పత్రికాప్రకటన                                                                 కాకినాడ  ఆగష్టు 27,  2019.

స్పందన సమస్యల పరిష్కారాన్ని  కలక్టర్లే స్వయంగా పరిశీలించాలి.
సెప్టెంబర్ నెలాఖరున ఆటో, ట్యాక్సీ నడుపుకునే వారికి వారి ఖాతాలో పదివేల రూ.లు
క్రీడా ప్రోత్సాహకాల్లో భాగంగా జాతీయస్థాయి క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతి
అక్టోబరు 15 నుండి రైతు భరోసా
మత్స్యదినోత్సవం నవంబర్ 21 నుండి సముద్రంలో వేటకు వెళ్ళే మత్స్యకార కుటుంబాలకు పదివేల రూపాయలు
డిశంబర్ 21 నుండి చేనేత వర్గాలకు చేయూత
జనవరి 26 నుండి అమ్మఒడి ప్రారంభం
ఫిబ్రవరి చివరిలో నాయిబ్రహ్మణులు, రజకులు, టైలర్లుకు ఆర్థిక సహాయం
ఉగాది రోజున 25 లక్షల ఇళ్ల పట్టాల పంపిణీ - ముఖ్యమంత్రి
మార్చి నాటికి పూజారులకు, ఇమాం, మౌజిన్‌లకు, ఫాదర్ లకు గౌరవవేతనాలు

- - -

స్పందన సమస్యల పరిష్కారంలో రాష్ట్రస్థాయిలో తూర్పుగోదావరి జిల్లా సంతృప్తి స్థాయిలో ప్రథమ స్థానంలో వుండడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరేన్స్ ద్వారా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డిని అభినందించారు. మంగళవారం రాష్ట్రముఖ్యమంత్రి సచివాలయం నుండి జిల్లా కలక్టర్లతో నిర్వహించిన వీడియోకన్ఫరెన్స్‌లో భాగంగా కలక్టర్ తన కార్యాలయ నుండి అధికారులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ స్పందన సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు చేపడుతున్నామని, అర్జీదారులకు మరింత సంతృప్తిస్థాయి పెంచే విధంగా నేరుగా లబ్ధిదారులతో ఫోన్‌లో మాట్లాడం జరుగుతుందన్నారు.  భూసమస్యలకు సంబంధించి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పరస్పరం చర్చించుకొని భూవివాదాలు లేకుండా పరిష్కరించడం జరుగుతుందని కలక్టర్లు  ముఖ్యమంత్రి కి వివరించారు.

జిల్లాలో 18 మంది పట్టా భూములున్నవారితో ఇసుక త్రవ్వకాలపై చర్చించడం జరిగిందన్నారు. సరైన నిర్ణయం తీసుకొని జిల్లాలో ఇసుక  కొరత లేకుండా చేయడం జరుగుతుందని కలక్టర్ వివరించారు. ఇసుక విధానంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వినియోగదారులకే ప్రయోజనం చేకూరే విధంగా  చర్యలు తీసుకొంటున్నామన్నారు.  ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అమలు చేసే కార్యక్రమాలను వెల్లడించారు.

సెప్టెంబరు మాసంలో శ్రీకాకుళం జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా  ఇంటింటికీ సన్నబియ్యం చేరుస్తామన్నారు. సెప్టెంబరు నెలాఖరునాటికి సొంత ఆటో,ట్యాక్సీ వున్న ప్రతి ఒక్కరికి వారి ఖాతాలో పదివేల రూపాయలు జమ చేస్తామన్నారు.  సెప్టెంబరు 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జాతీయ స్థాయిలో బంగారు, రజత, కాంస్య  పతకాలు పొందిన వారికి నగదు ప్రోత్సహకాలతో ప్రోత్సహిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అక్టోబరు 15వ తేదీ నుండి రైతు భరోసా ప్రారంభిస్తున్నామన్నారు.

నవంబరు 21 వ తేదీ మత్స్యకార దినోత్సవం సందర్భంగా సముద్రంలో వేటకు వెళ్ళే మత్స్యకార కుటుంబాలకు పదివేల రూపాయలు నగదు  వారి ఖాతాలో వేస్తామన్నారు. మత్స్య దినోత్సం సందర్భంగా డిశంబరు 21వ తేదీ నుండి చేనేత వర్గాల్లో  మగ్గం వున్న ప్రతీ కుటుంబానికి 24 వేల రూ.లు వారి ఖాతాలో జమ చేస్తున్నామన్నారు.

జనవరి 26వ తేదీ నుండి అమ్మఒడి ప్రారంభిస్తున్నామన్నారు.

ఫిబ్రవరి చివరి నాటికి నాయి బ్రాహ్మణులు, రజకులు, టైలర్స్ షాపులు వున్న వారికి వారి ఖాతాలో పదివేల రూ.లు జమ చేస్తున్నామన్నారు.

ఉగాది రోజున 25 లక్ష మందికి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం వుంటుందన్నారు.

మార్చి చివరి నాటికి పూజారులు, ఇమాం, మౌజిక్, ఫాదర్‌లకు గౌరవ వేతనం ఇవ్వనున్నారని ముఖ్యమంత్రి ప్రకటించారు.  వీటికి సంబంధించిన త్వరలో మర్గదర్శకాలు విడుదల చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో  కలక్టర్ తో పాటు  పాల్గొన్న జెసి జి.లక్ష్మిశ, జెసి-2 జి.రాజకుమారి, డిఆర్‌ఓ సిహెచ్.సత్తిబాబు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)